VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 18-04-2023 సంపుటి : 04 సంచిక : 201 పేజీలు : 4 వెల : రూ 3-00

# కీలక నేతలతో సీఎం జగన్ అత్యవసర భేటీ



తాడేపల్లి వైఎస్ఆర్‌సీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి కొంత మంది కీలక నేతలతో అత్యవసరంగా సమావేశం అయ్యారు. మమూలుగా అనంతపురం జిల్లా శింగనమలలో పర్యటించాల్సి ఉంది. విద్యా దీవెన పథకానికి బటన్ నొక్కాల్సి ఉంది. కానీ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నిజానికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉదయం పులివెందులలో వైఎస్ అవినాష్ రెడ్డిని కలిశారు. ఆయనతో పాటు హైదరాబాద్ బయలుదేరారు. కానీ మధ్యలో సీఎం జగన్ నుంచి పిలుపు రావడంతో విజయవాడ చేరుకుని .. సమావేశంలో పాల్గొన్నారు. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ విచారణపై తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ హఠాత్తుగా వేగం పెంచడం వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు

## రాజకీయ పరిణామాలపై విస్తృత చర్చ !

చేయడంతో పాటు అవినాష్ రెడ్డిని కూడా నిందితునిగా చేర్చింది. అవినాష్ రెడ్డిని కూడా విచారణకు రావాలని ఆదేశించింది. ఈ పరిణామాలతో ఆయన అరెస్టు కూడా జరుగుతుదన్న ప్రచారం ఉంది. ఈ పరిణామాలపై ఎలా స్పందించాలి.. ఎలాంటి రాజకీయ వ్యూహాలు అలంభిచాలన్నదానిపై సీఎం జగన్ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డితో చర్చించినట్లుగా తెలుస్తోంది. అవినాష్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాత్రమే కాదు.. సీఎం జగన్‌కు సోదరుడు అవుతారు. కుటుంబానికి సంబంధించిన ఇష్యూ కావడంతో పాటు.. ఈ హత్య కేసులో అవినాష్ రెడ్డి కుటుంబానికి జగన్ మద్దతుగా ఉంటున్నారు. అదే సమయంలో సీఎం జగన్ సతీమణి భారతి అటెండర్ నవీన్ , సీఎం జగన్ పీఏ కృష్ణమోహన్ రెడ్డిలను సీబీఐ విచారణ జరిపింది. వారికి అవినాష్ రెడ్డి వైఎస్ వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారు జామున ఫోన్ చేసినట్లుగా కాల్ రికార్డ్స్ ఉండటంతో ఈ విచారణ జరిపింది. అందుకే ఈ కేసు విషయంలో సీఎం జగన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని న్యాయనిపుణులతోనూ మాట్లాడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి కానీ ఆయన కుటుంబానికి ఏవిూ సంబంధంలేదని.. ఓ కన్ను మరో కన్నును ఎందుకు పొడుచుకుంటుందని జగన్ అసెంబ్లీలో చెప్పారు. ఈ హత్య ఘటనలో జరుగుతోందంతా తప్పుడు ప్రచారమేనంటున్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి .. వైఎస్ వివేకా చేసుకున్న రెండో పెళ్లి వల్లనే ఈ హత్య జరిగిందని కోర్టుకు చెబుతున్నారు. వైఎస్ భాస్కర్ రెడ్డి వివాహేతర బంధం వల్ల.. ఈ హత్య జరిగిందని వాదిస్తున్నారు. ఈ కేసులో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటూడటంతో ఎప్పుడేం జరుగుతోందనని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు టెన్షన్ పడుతున్నాయి.

# హరీష్ రావు వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

అమరావతి,ఏప్రిల్17(: గత రెండు మూడు రోజులుగా తెలంగాణ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రమంత్రులు, నేతలు కూడా మండిపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు చేయడం దానికి ప్రతిస్పందనగా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం.. ఈ క్రమంలో హద్దులు దాటి ప్రతి విమర్శలకు దిగడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అలాగే ఇరు రాష్ట్రాల ప్రజలకు ఇది ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో తెలంగాణ, అంధ్రప్రదేశ్ రాజకీయ నాయకుల్లో అగ్గి రాజుకుంటోంది. పరోక్షంగా ఒకరినొకరు విమర్శించుకుంటున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి హరీష్ రావు ఆంధప్రదేశ్ మంత్రులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు నాయకుల్లో చర్చకు దారి తీస్తోంది. హరీష్ చేసిన వ్యాఖ్యలకు ఏపీ మంత్రులు కౌంటర్ ఇస్తున్నారు. అయితే, ఏపీ మంత్రులు చేస్తున్న కామెంట్స్‌పై స్పందించిన పవన్ కల్యాణ్.. ఏపీ మంత్రులు తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రులు అదుపుతప్పి తెలంగాణ సెంటిమెంట్‌ను దెబ్బతీయవద్దని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. దీనికి ప్రతిగా మాజీమంత్రి పేర్ని నాని కూడా ఘాటుగగానే స్పందించారు. కన్నతల్లి లాంటి ఎపిని పవన్ కళ్యాణ్ విస్మరించారని మండిపడ్డారు. అంతకుముందు జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..మంత్రి హరీశ్ రావు ఏ సందర్భంగా వ్యాఖ్యలు చేశారో తెలియదు. దానికి ప్రతిస్పందనగా వైసీపీ నాయకులు, మంత్రులు తెలంగాణ ప్రజలను తిట్టడం, తెలంగాణ ప్రాంతాన్ని విమర్శించడం, తెలంగాణ ఆత్మగౌ రవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడటం నాకు వ్యక్తిగతంగా మనస్తాపం కలిగించిందన్నారు. దయచేసి వైసీపీ నాయకులకు నా విన్నపం.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి. తెలంగాణ మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్నాయకుంటే ఆయన్నే విమర్శించండి. అంతేకానీ తెలంగాణ ప్రజలను వివాదాల్లోకి లాగవద్దన్నారు. ముఖ్యంగా వైసీపీ సీనియర్ నాయకులు దీనిపై స్పందించాలి. మీకు తెలంగాణలో ఇండ్లు, వ్యాపారాలు ఉన్నాయి. బొత్స వంటి వాళ్లు ఇక్కడ వ్యాపారాలు చేసినవాళ్లే కదా? బొత్స కుటుంబానికి ఇక్కడ కేబుల్ వ్యాపారం ఉండేది.

**తెలంగాణ ప్రజలను విమర్శించడం తగదన్న పవన్**
**జనసేనాని వ్యాఖ్యలపై మండిపడ్డ పేర్ని నాని**
**తల్లిలాంటి ఎపిపై పవన్‌కు ప్రేమలేదని విమర్శలు**




# ఏపీలో మండిపోతున్న ఎండలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. గతం వారం రోజులుగా ప్రతిరోజు ఎండ తీవ్రత పెరుగుతుంది. వారం రోజుల వ్యవధిలో 39 డిగ్రీల నుంచి 42 డిగ్రీలకు పైగా ఎండ తీవ్రత చేరుకుంది.బెజవాడ, రాజమండ్రి, గుంటూరు, తిరుపతి, విశాఖలో విపరీతంగా వేడిమి పెరుగుతున్నాది. వడగాలుల తాకిడితో ఏపీలోని 100కి పైగా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ దెబ్బకి 12 గంటల లోపే నగర వాసులు ఇళ్లకు చేరుతున్నారు. దీంతో నగరాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి మరింతగా ఎండ తీవ్రత పెరగనున్నది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే ముందు తగిన జాగ్రత్త చర్యలతో బయటకు రావాలని



ఎఓఆ సూచించింది.ఏపీలో ఎండలు దంచికొడుతున్నాయి. మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే చాలా మంది భయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నట్లు ఏపీ వాతావరణశాఖ తెలిపింది. తాజాగా భారత వాతావరణ కేద్రం ఏపీ ప్రజలను అలర్ట్ చేసింది. రాష్ట్రంలో చాలా మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7, అనకాపల్లిలో 13, తూర్పుగోదావరిలో 10, ఏలూరులో 1, గుంటూరులో 6, కాకినాడలో 16, కోనసీమలో 6, కృష్ణాజిల్లాలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 6, పార్వతీపురంమన్యంలో 7, శ్రీకాకుళంలో 13, విశాఖపట్నంలో 3, విజయనగరంలో 24 మండలాల్లో వడగాల్పులు ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అనకాపల్లిలో 10, కాకినాడలో 2, ఎన్టీఆర్ లో 2 మండలంలో తీవ్రమైన వడగాల్పులు నమోదవుతున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ వాతావరణ శాఖ తెలిపింది.

# లిక్కర్ స్కామ్‌లో దక్కని ఊరట

**సిసిఓడియా రిమాండ్ మే1 వరకు పొడిగింపు**

న్యూఢిల్లీ,ఏప్రిల్17 :ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియాకుమరోమారు నిరాశే ఎదురయయింది. బెయిల్‌పై ఎలాంటి ఊరట దక్కలేదు. సిసోడియా జ్యూడిషియల్ రిమాండ్ ను మే 1వ తేదీ వరకు సీబీఐ స్పెషల్ కోర్టు పొడిగించింది. అఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా ఈడీ, సీబీఐ కేసుల్లో మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ ఏప్రిల్ 17 తో ముగిసింది. సిసోడియాను ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. సీబీఐ కేసులో ఏప్రిల్ 27 వరకు, ఈడీ కేసులో ఏప్రిల్ 29 వరకు సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. ఇదే కేసులో రామచంద్ర పిళ్ళై కస్టడీని మే 1 వరకు పొడిగించింది కోర్టు. ఫిబ్రవరిలో సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. ఈ కేసులో ఇప్పటికే రెండు చార్జ్ షీట్లు దాఖలు చేసిన ఈడీ త్వరలో మూడో చార్జ్ షీట్ దాఖలు చేయనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా రిమాండ్ రిపోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేరును చేర్చింది ఈడీ. సీబీఐ నోటీసులివ్వడంతో కేజ్రీవాల్ 16న సీబీఐ విచారణకు హాజరయ్యారు. దాదాపు 9 గంటల పాటు కేజ్రీవాల్ ను సీబీఐ విచారించింది. ఎన్ని సార్లు పిలిచినా సీబీఐ విచారణకు హాజరవుతానని కేజ్రీవాల్ చెప్పారు. ఈడీ విచారణ మొత్తం వంద కోట్ల ముడుపుల గురించే విచారణ జరుగుతోంది. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కూడా ఈడీ విచారించింది.

# నేడు బద్వేలుకు చంద్రబాబు నాయుడు రాక

## నాలుగు సంవత్సరాల తర్వాత బద్వేలుకు వస్తున్న చంద్రబాబు



బద్వేలు ,బద్వేల్ కు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం వస్తున్నారు చంద్రబాబు రాక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లని చక చక జరిగిపోతున్నాయి కడపలో మంగళవారం జరిగే తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ సదస్సు ముగిసిన తర్వాత మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేసుకొని చంద్రబాబు బద్వేలుకు వస్తున్నారు మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ స్వగృహంలో చంద్రబాబు బసచేస్తారు అనంతరం బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు చెందిన కళ్యాణ మండపంలో బద్వేలు మైదుకూరు నియోజకవర్గాల చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరుగుతుంది దాదాపు రెండు గంటలపాటు జరిగే ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు అచ్చినాయుడు కడప జిల్లా నేతలు పాల్గొంటారు చంద్రబాబు నిర్వహించే ఈ సమావేశం అత్యంత కీలకంగా మారింది బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం రిజర్వ్ అయిన తర్వాత ప్రతి ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇప్పుడు పరిణామాలు మారడంతో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమా గా ఉన్నారు అంతేకాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పార్టీ పటిష్టంగా ఉంది మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆవె కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి పార్టీ విజయం కోసం ఎన్నికల ముందు నుంచే కష్టపడుతున్నారు ఇది ఎవరు కూడా కాదని నిజం గతంలో కంటే ఇప్పుడు వారు ఎంత స్పీడ్ గా ఉన్నారుఇటీవల కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ రెండు సమావేశాల్లో చంద్రబాబు నాయుడు బద్వేలు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు కార్యకర్తలు నాయకులు బాగా పని చేస్తున్నారని కితాబు ఇచ్చారు ఎన్నికల సమయం మరి ఎంతో దూరంలో లేదని ఇప్పటినుంచి నాయకులు కార్యకర్తలు మరింతగా పనిచేయాలని వారికి చెప్పడం జరిగింది ఇది ఇలా ఉంటే బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరనేది ఇప్పటివరకు స్పష్టంగా రావడం లేదు బద్వేల్ అసెంబ్లీ తర్వాత ప్రతి ఎన్నికల్లోను కొత్త ముఖాలే అభ్యర్థిగా ఉంటూ వచ్చారు తాజాగా జరిగిన 2019 ఎన్నికల్లో డాక్టర్ రాజశేఖర్ ను అభ్యర్థిగా పోటీ చేశారు తాజాగా జరిగిన బద్వేల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో డాక్టర్ రాజశేఖర్ ను పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది కానీ తెలుగుదేశం పార్టీ ఉప ఎన్నికల్లో పోటీ చేయలేదు ఇప్పుడు డాక్టర్ రాజశేఖర్నుతెలుగుదేశం దూరంగా పెట్టింది ఆయన కూడా తెలుగుదేశం పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు ఇప్పుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్త అభ్యర్థి కోసం వేట ప్రారంభించినట్లు ప్రచారం చాలా రోజులుగా జరుగుతుంది

# మంత్రులు క్షమాపణ చెప్పరు

**మంత్రులకు పవన్ క్షమాపణలు చెప్పాలి**
**కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు**

అమరావతి,ఏప్రిల్17 : తెలంగాణ మంత్రి హరీశ్ రావు వర్సెస్ ఏపీ మంత్రుల మధ్య మాటల తూటాలు పేలిన విషయం తెలిసిందే. దీనిపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించడం.. ఏపీ రాజకీయాలను మరింత వేడెక్కింది. ఏపీపై మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత వైసీపీ మంత్రులు చేసిన విమర్శలు, ప్రతి విమర్శలు హద్దులు దాటి పోయారంటూ పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మేం కాదు.. పవన్ కల్యాణెళి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు డిమాండ్ చేశారు. పవన్ వ్యాఖ్యలపై వైసీపీ నేత, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు స్పందించారు. తెలంగాణను, తెలంగాణ ప్రజలను తక్కువ చేసేలా తమ మంత్రులు ఒక్క మాట కూడా మాట్లాడలేదని అడపా శేషు అన్నారు. ఏపీ మంత్రులనుద్దేశించి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. పవన్ కల్యాణెళి తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీలో అభివృద్ధి గురించి తెలంగాణ మంత్రి హరీశ్ రావు మాట్లాడితే దానికి సమాధానంగా తెలంగాణలో పరిస్థితి గురించి ఏపీ మంత్రులు మాట్లాడారని అన్నారు. ఏపీ మంత్రులనుద్దేశించిన చెప్పిన మాటలను వెనక్కి తీసుకొని ఏపీ ప్రజలకు పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని శేషు డిమాండ్ చేశారు. ఓధప్రదేశ్ అంటే జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఒక వ్యాపార సంస్థగా విమర్శించారు. వారానికో, పదిరోజులకోసారి రాష్ట్రానికి వచ్చి ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టి పోవడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. ఇక్కడి ప్రజలు ప్రజలుగా కనిపించడం లేదా అని పవన్‌ను ప్రశ్నించారు.

# కోడికత్తి కేసులో కుట్ర కోణం ఉంది

**జగన్ తరపు న్యాయవాది వాదనలు**
**విచారణ 20కి వాయిదా వేసిని కోర్టు**

విజయవాడ,ఏప్రిల్17 : కోడికత్తి కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు విచారణను ఎన్ఐఏ కోర్టు ఈనెల 20కి వాయిదా వేసింది. సోమవారం ఉదయం ఎన్ఐఏ కోర్టు ముందుకు ఈ కేసు విచారణకు రాగా.. జగన్ తరపు న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ఎన్ఐఏ, నిందితుడి తరపున న్యాయవా దులు వేసిన కౌంటర్‌లపై న్యాయవాది వెంకటేశ్వర్లు వాదించారు. నిందితుడు వైసీపీ సింపతైజర్ అని చెప్పేందుకు కావాలనే ప్రయత్నించా రన్నారు. నిందితుడి కుటుంబానికి జన్మభూమి కమిటీ ద్వారా ఇంటి స్థలం కూడా సాంక్షన్




అయిందని కోర్టుకు తెలిపారు. క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్, టీడీపీతో సంబంధాలు ఉన్న వ్యక్తికి ఎయిర్ పోర్టులో ఎలా ఉద్యోగం ఇచ్చారని ప్రశ్నించారు. ఇవన్నీ అనేక అనుమానాలకు కారణం అవుతున్నాయన్నారు. అలాగే ఆపరేషన్ గరుడ అంశాన్ని జగన్ తరపు న్యాయ వాది తన వాదనలో ప్రస్తావించారు. బాధితునిగా సీఎం జగన్‌కు ఈ కేసులో మరింత లోతుగా విచారణ చేయించాలని అడిగే హక్కు ఉందని వాదనలు వినిపించారు. సాక్ష్యం నమోదుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించాలని అభ్యర్థించారు. కోడి కత్తి కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 23 రోజుల్లోనే ఎన్ఐఏ అభియోగం పత్రం దాఖలు చేసిందని.. అయితే అంత తొందరగా అభియోగం పత్రం ఎలా దాఖలు చేయగలుగుతారని కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. మొత్తం 39 మంది సాక్షులను 5 రోజులోనే విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేశారన్నారు. ఒకే రోజున 35 మంది సాక్ష్యాలను విచారించారని... మూడు బృందాల అధికారులు ఈ విచారణ చేశారని తెలిపారు. ఛార్జిషీట్ చదివితే తదుపరి దర్యాప్తు అవసరమని సాధారణ పౌరుడికి అర్థమవుతుందని చెప్పారు. జగన్ వాగ్మూలాన్ని అదనపు ఎస్పీ తీసుకున్నారన్నారు. నిందుతుడు శ్రీనును హర్షవర్ధన్ పథకం ప్రకారమే రెస్టారెంట్‌లోకి తీసుకెళ్లారని తెలిపారు.

# సంపాదకీయం

మంగళవారం 18-04-2023

## స్వలింగ సంపర్కం చట్టబద్ధత సాధ్యమా

స్వలింగ సంపర్కం అనేది నేరంగా పరిగణించవద్దని గత ఏడాది కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే స్వలింగ వివాహాలపై ఇప్పటివరకూ చట్టబద్ధత లేదు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. స్వలింగ సంపర్క వివాహాలకు చట్టబద్దత కల్పించాలా వద్దా అనే విషయంపై దాఖలైన పిటీషన్లపై విచారణను 5 మంది న్యాయమూర్తుల ధర్మాసనానికి సుప్రీంకోర్టు బదిలీ చేసింది. ఈ పిటీషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం విచారించనుంది. సేమ్ సెక్స్ మ్యారేజీకి చట్టబద్దతకు సంబంధించిన పిటిషన్లపై ఏప్రిల్ 18వ తేదీన విచారణ ప్రారంభం కానుంది. స్వలింగ వివాహాలకు దేశంలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ ఉంది. కానీ ఇలాంటి వివాహాలు హిందూ వివాహ చట్టం, విదేశీ వివాహ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం నిబంధనలకు విరుద్ధమని సైతం పలు రాష్ట్రాల హైకోర్టుల్లో పిటీషన్లు దాఖలయ్యాయి. స్వలింగ సంపర్కం నేరంగా పరిగణించవద్దని సుప్రీంకోర్టు చెప్పిందని, కనుక ఈ వివాహాలకు సైతం చట్టబద్ధత కల్పిస్తే ఏ సమస్య ఉండదని దేశ వ్యాప్తంగా కోర్టుల్లో పిటీషన్లు దాఖలవుతున్నాయి. దాంతో సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం జనవరిలో పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌లను హైకోర్టుల నుంచి సుప్రీంకోర్టుకు బదిలీ చేసింది. మార్చి నెలలో భారత ప్రభుత్వ అభ్యర్థనను సైతం వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. స్వలింగ సంపర్కుల వివాహాని కి గుర్తింపు, చట్టబద్ధతను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇదివరకే సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. స్వలింగ సంపర్కులు, రెండు భిన్న సంపర్కుల మధ్య సంబంధాలు స్పష్టంగా భిన్నమైనవి అని తన పిటీషన్ లో కేంద్రం పేర్కొంది. స్వలింగ సంపర్కులు జంటగా జీవించడాన్ని నేరంగా పరిగణించాలి. అప్పుడే భార్య, భర్త, సంతానం లాంటివి ఓ మంచి కుటుంబంగా ఉంటాయని.. స్వలింగ సంపర్కుల జంటను సాధారణ భార్యభర్తల సంబంధంతో పోల్చి చూడలేమని సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టం చేసింది. సెప్టెంబరు 6, 2018న సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం.. వయోజన స్వలింగ సంపర్కులు లేదా భిన్న లింగ సంపర్కులు ఏకాభిప్రాయంతో సెక్స్ చేయడం నేరం కాదని ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. బ్రిటీషు పాలనతో చేసిన చట్టాలు వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాలరాసేలా ఉన్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. సమాజ ప్రయోజనాల దృష్ట్యా స్వలింగ వివాహాల సమస్యను పరిష్కరించాలని మాజీ న్యాయమూర్తులు ఓ ప్రకటనలో కోరారు. త్రిసభ్య ధర్మాసనం నుంచి స్వలింగ వివాహాల చట్టబద్ధత పిటీషన్లను సీజేఐ సహా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి బదిలీ చేసింది సుప్రీంకోర్టు. స్వలింగ వివాహాలు నేరంగా పరిగణించని నవతేజ్ జోహార్ కేసులో 2018 రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు ఇది సీక్వెల్ అని సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, నీరజ్ కిషన్ కౌల్, మేనకా గురుస్వామి, న్యాయవాది అరుంధతీ కట్జూ వాదించారు . ఈ కేసు నుండి అనేక జీవన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి... పుట్టస్వామి కేసులో గోప్యతను రాజ్యాంగ హక్కుగా మీ ప్రభువులు సమర్థించారు " అని రోహత్గీ సమర్పించారు. 1954 చట్టం ప్రకారం కులాంతర, మతాంతర వివాహం చేసుకోవాలనుకునే జంటలకు ఒకే రకమైన రక్షణ కల్పించాలని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్ వ్యక్తిగత చట్టాలను స్పృశించలేదని, 1954 చట్టాన్ని లింగ-తటస్థంగా మార్చాలని మాత్రమే కోరిందని రోహత్గీ చెప్పారు. "వివాహం 'ఇద్దరు వ్యక్తుల' మధ్య జరగాలని మాత్రమే చట్టం చెబుతోంది. ఇది ం మరియు ః ల కలయిక అని చెప్పలేదు," అని ఓతీ. రోహత్గీ సమర్పించారు. "ఈ చట్టం స్వలింగ జంటలు మరియు వ్యతిరేక లింగ జంటల మధ్య వివక్ష చూపేంత వరకు రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తుంది, స్వలింగ జంటలకు చట్టపరమైన హక్కులతో పాటు వివాహం నుండి ప్రవహించే సామాజిక గుర్తింపు మరియు హోదా రెండింటినీ నిరాకరిస్తుంది? ప్రత్యేక వివాహ చట్టం 1954 వారి లింగ గుర్తింపు మరియు లైంగిక ధోరణితో సంబంధం లేకుండా ఎవరైనా ఇద్దరు వ్యక్తుల మధ్య వివాహానికి దరఖాస్తు చేయాలి" అని పిటిషన్‌లో పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛ యొక్క గుండెలో మనం ఎవరో ఎంచుకునే స్వేచ్ఛ ఉంది, మనం ఎవరిని ప్రేమించాలనుకుంటున్నామో మరియు మన మనస్సాక్షికి నిజమైన జీవితాన్ని గడపడం, హింసకు భయపడకుండా మాత్రమే కాకుండా పూర్తి హృదయంతో మరియు సమానంగా జీవించడం. ఈ దేశ పౌరులు. ఒకరినొకరు ప్రేమించుకునే స్వేచ్ఛ ఉన్నప్పటికీ, సుప్రియో మరియు అభయ్ ఇప్పటికీ సంతోషం మరియు గుర్తింపుతో సంతోషకరమైన వివాహాన్ని కలిగి ఉండలేకపోతున్నారు, "అని పిటిషన్ పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 377 ప్రకారం ఒకే లింగానికి చెందిన పెద్దల మధ్య ప్రైవేట్ అంగీకారంతో లైంగిక ప్రవర్తనను నేరంగా పరిగణించడం స్పష్టంగా రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా పేర్కొంది.

# వివేకా హత్య కేసు

కడ, ఏప్రిల్ 17, వైఎస్ వివేకా హత్యకేసు విచారణలో సీబీఐ అధికారులు వేగం పెంచారు. ఈ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కరరెడ్డిని ఆదివారం పులివెందులలో అరెస్టు చేశారు. అంతకు ముందు తెల్లవారు జామునే రెండు వాహనాలలో పులివెందులలోని అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారులు అక్కడ భాస్కరరెడ్డిని విచారించారు. అనంతరం ఆయనను అదుపులోనికి తీసుకుని హైవదరాబాద్ తరలించారు. ఈ కేసులో రెండు రోజుల కిందట అరెస్టైన అవినాష్ రెడ్డి సన్నిహితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా భాస్కరరెడ్డిని విచారించిన పోలీసులు భాస్కరరెడ్డిని అదుపులోనికి తీసుకున్నారు. భాస్కరరెడ్డి అరెస్టు విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భాస్కరరెడ్డి నివాసానికి చేరుకున్నారు. పటిష్ట బందోబస్తు మధ్య భాస్కరరెడ్డిని సీబీఐ అధికారులు మైదరాబాద్ తరలించారు. వివేకా హత్య కేసులో వరుస అరెస్టులతో సీబీఐ దూకుడు పెంచింది. గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి, ఇప్పుడు భాస్కరరెడ్డి తరువాతి వంతు వైసీపీ ఎంపి అవినాష్ రెడ్డే అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వారి విశ్లేషణలు సరైనవేనని అనిపించే విధంగానే పరిణామాలు సంభవిస్తున్నాయి. పులివెందులలో భాస్కరరెడ్డి అరెస్టు కాగానే.. హైదరాబాద్ లోని వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి సీబీఐ అధికారులు చేరుకున్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని ఇప్పటికే నాలుగుసార్లు విచారించిన సీబీఐ, ఇప్పుడు మరోసారి ఆయన నివాసానికి వెళ్లడంతో ఇహనో, ఇప్పుడో ఆయన అరెస్టు కూడా అనివార్యమన్న భావన వ్యక్తమౌతోంది. అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తామని గతంలోనే సీబీఐ హైకోర్టుకు తెలిపింది. ఇప్పుడు

### నెక్స్ట్ ఎవరు...

అవినాష్ రెడ్డి తండ్రి భాస్కరరెడ్డిని అరెస్టు చేయడం, హైదరాబాద్ లోని అవినాష్ రెడ్డి నివాసానికి సీబీఐ అధికారులు చేరుకోవడం చూస్తుంటే ఆయనను కూడా అదుపులోనికి తీసుకునే అవకాశాలున్నాయని అంటున్నారు. గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో అవినాష్ రెడ్డి పేరు ప్రస్తావించడం, అలాగే వివేకా హత్య కేసులో మరిన్ని అరెస్టులు ఉంటాయని సీబీఐ పేర్కొనడం.. తగ్గట్టుగానే ఉదయమే భాస్కరరెడ్డిని పులివెందులలో అదుపులోనికి తీసుకోవడం, అలాగే హైదరాబాద్ లోని అవినాష్ రెడ్డి నివాసానికి సీబీఐ అధికారులు చేరుకోవడం చూస్తుంటే వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వరుస అరెస్టుల నేపథ్యంలో వివేకా హత్య కేసు కొలిక్కి వస్తున్నట్లే అనిపిస్తోంది. గజ్జట ఉదయ్ కుమార్ ను అరెస్టు చేసిన సీబీఐ అతడి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలను పేర్కొన్న సంగతి తెలిసిందే. వివేకా హత్య జరిగిన నిముషాల వ్యవధిలో ఉదయ్ కుమార్ రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు ఘటనాస్థలానికి చేరుకున్నారనీ, సాక్ష్యాలను మాయం చేసి గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారనీ రిమాండ్ రిపోర్టులో పేర్కొనడమే కాకుండా అందుకు సంబంధించి గూగుల్ లుకౌట్ ఆధారాలు కూడా సమర్పించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే వివేకా హత్య కేసు తార్కిక ముగింపునకు వస్తోందని న్యాయ నిపుణులు అంటున్నారు.

# ఇక అంబటి పొలిటికల్ ఇన్నింగ్స్



గుంటూరు, ఏప్రిల్ 17,అంబటి రాయుడు ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన దేశంలో సినిమా, క్రికెట్ స్టార్లకు ఉన్నంత క్రేజ్ ఎవరికీ ఉండదు. ఇక లోకల్ టాలెంటెడ్ ప్లేయర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అంబటి రాయుడు.. అనుకున్న విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోయాడు. కెరీర్‌లో వేసిన అనేక తప్పటడుగులు..రిటైర్మెంట్ల ప్రకటనలు.. వివాదాలు ఇలా అనేక మజిలీల తర్వాత ఇప్పుడు ఆయన చూపు పొలిటికల్ కెరీర్ వైపు పడింది. ప్రస్తుతం ఐపీఎల్ అయిన తర్వాత ఆయన గేమ్ నుంచి పూర్తిగా రిటైర్మెంట్ తీసుకుని రాజకీయాల వైపు చూడాలని అనుకుంటున్నరు. ఈ విషయాన్ని ఆయనే చెబుతున్నారు. గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఇదే ఉత్తమ మార్గం అనుకుంటున్నానని కొందరిని కలిసిన తర్వాత తుది నిర్ణయం చెబుతానంటున్నారు. ఏ పార్టీలో చేరాలన్నది కూడా అప్పుడే తెలుస్తుంది' అని రాయుడు చెప్పాడు. హైదరాబాద్‌లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తెలంగాణలో కాకుండా ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. అయితే ఏ పార్టీ అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, టీడీపీలు అంబటి రాయుడు పార్టీలో చేరుతానంటే ఖచ్చితంగా ఆహ్వానిస్తాయి. కానీ పోటీ చేయడానికి టిక్కెట్ కేటాయించడం మాత్రం కష్టమని చెబుతున్నారు. ఎందుకంటే రెండు పార్టీల్లో కష్టపడిన నేతలు ఉన్నారు. రాత్రికి రాత్రి వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం సాధ్యం కాదు. క్రికెటర్ ఉన్న క్రేజ్ ను ఉపయోగించుకోవాలని అనుకుంటారు కానీ.. అలా ఓట్లు పడతాయని మాత్రం అనుకోరు. అందుకే అంబటి రాయుడు ఆయా పార్టీలో చేరినంత మాత్రాన వెంటనే టిక్కెట్ లభించడం కష్టం. అయితే బీఆర్ఎస్ నుంచి అంబటిరాయుడు ఆఫర్ వెళ్లినట్లుగా చెబుతున్నారు. బీఆర్ఎస్ ఏపీ ప్రెసిడెంట్? తోట చంద్రశేఖర్.. బీఆర్ఎస్‌లో చేరి గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేయాలని ఆహ్వానించినట్లుగా చెబుతున్నారు. అయితే అంబటి ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. అంబటి రాయుడు దూకుడైన మనస్థత్వం ఉన్న వ్యక్తి. వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. తర్వాత మారుస్తారు. క్రికెటర్ గా ఆయన తీసుకున్న నిర్ణయాలే కెరీర్ ను డ్యామేజ్ చేశాయి. బీసీసీఐకి పోటీగా పెట్టిన లీగ్ లో చేరి.. చాలా కాలం సమయం వృధా చేసుకున్నారు. తర్వాత మళ్లీ బీసీసీఐ పరిధిలోకి వచ్చినా అనవసర ఆగ్రహాలతో చాలా సార్లు అవకాశాలు కోల్పోయారు. ఓ సారి రిటైర్మెంట్ కూడా ప్రకటించేశారు. కానీ మళ్లీ ఆటలోకి వచ్చారు. అలా అనేక పరిణామాలతో ఆయన తీరు కాస్త వివాదాస్పదంగా ఉంటుంది. ఆయన రాజకీయాల్లో ఇలా ఉంటే... ఏ పార్టీలోనూ నిలకడగా ఉండలేరని.. క్రికెటర్ గా కంటే వేగంగా పొలిటికల్ కెరీర్ ముగిసిపోతుందని అంచనా వేస్తున్నారు.

# మద్యం దిగుమతిలో ఏపీ



విజయవాడ, ఏప్రిల్ 17, విచిత్రంగా అనిపించినా ఇది నిజం. ఏపీ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి చేసుకుంటోంది. పొరుగు రాష్ట్రాల నుంచి ప్రభుత్వమే దిగుమతి చేసుకొని బార్లు, మద్యం షాపులకు సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం, బార్ పాలసీ తీసుకొచ్చింది. ప్రైవేటు నిర్వహణలోని మద్యం షాపులను స్వాధీనం చేసుకొని షాపుల సంఖ్యను కుదించింది. గతంలో మద్యం సరఫరాకే పరిమితమైన ఏపీబీసీఎల్‌కు షాపుల నిర్వహణ బాధ్యతను కూడా అప్పగించింది. అయితే పాత బ్రాండ్లన్నీ ఆపేసి.. కొత్త బ్రాండ్లను మాత్రమే అమ్ముతున్నారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల ఏడాది కావడంతో బ్రాండ్ల అంశాన్ని మరుగున పర్చడానికి పాత బ్రాండ్లను అందుబాటులో ఉంచేందుకు నిర్ణయించారు. అయితే ఆయా సంస్థలు డిస్టిలరీలు మూతబడ్డాయి . ఆ కంపెనీలు లైసెన్స్‌లు కూడా రెన్యువల్ చేసుకోలేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది. ఇందులో భాగంగా దిగుమతి సుంకం కట్టించుకొని పాత బ్రాండ్ల మద్యం ఏపీబీసీఎల్ దిగుమతి చేసుకుంటుంది. ఇక్కడ ఇంపోర్టెడ్ లేబుల్ వేసి బార్లకు, మద్యం షాపులకు సరఫరా చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఇతర రాష్ట్రాల మద్యం అమ్మినా, దగ్గర ఉంచుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. కానీ ఇప్పుడు ప్రభుత్వమే అధికారికగా దిగుమతి చేసుకుంటోంది. కొన్ని బ్రాండ్లు గోవా, ఢిల్లీ, పంజాబ్ తదితర ప్రాంతాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. వీటిని ఏపీబీసీఎల్ డిపోలకు తరలించిన తర్వాత ఇంపోర్టు స్టిక్కర్లు వేసి షాపులు, బార్లకు సరఫరా చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క నిర్ణయం కూడా.. సరైన పద్ధతిలోతీసుకోలేదు. ప్రతీది రాష్ట్ర ప్రజల్ని .. రాష్ట్రాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే తాము మాత్రం ఆర్థికంగా లాభపడే నిర్ణయాలు తీసుకున్నారు. అలాంటివి ఇప్పుడు బయటపడుతున్నాయి.

# స్పందన పిర్యాదులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలి

**ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి**

నెల్లూరు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా స్పందన కార్యక్రమంలో పిటిషన్ దారుల సమస్యలను నెల్లూరు జిల్లా నూతన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పరిశీలించారు. సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే స్పందన కార్యక్రమనికి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి అర్జీదారులు తమ సమస్యలను చెప్పుకొవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చారు, దీనిలో భాగంగా కొన్ని పిటిషన్లు ను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు, అర్జీదారులు చెప్పే సమస్యలను ఓపిగ్గా విని అర్జీదారుల సమస్యలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం యధావిధిగా ఏర్పాటు చేశారు...

# టీటీడీపై 40 నకిలీ వెబ్ సైట్లు

తిరుపతి, ఏప్రిల్ 17,అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదనకు అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు తిరుమల తిరుపతి దేవస్థానంపై నకిలీ వెబ్ సైట్లను సృష్టించి అమాయకులైన భక్తులను మోసంచేస్తున్నారు. కొంత కాలంగా టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డికి వస్తున్న ఫిర్యాదులపై అప్రమత్తమైన టీటీడీ నకిలీ వెబ్ సైట్లపై దృష్టి సారించింది. దాదాపు నలభైకు పైగా నకిలీ వెబ్ సైట్లను గుర్తించి వాటిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుమల శ్రీవారి దర్శనానికి దేశ విదేశాల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. క్షణకాలం పాటు జరిగే శ్రీనివాసుడి దివ్య మంగళ దర్శనం కోసం ఎన్ని రోజులైనా నిరీక్షిస్తారు. తిరుమలకు వచ్చే భక్తులకు అనేక రకాలుగా స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేస్తుంటుంది టీటీడీ. ఇందులో ముఖ్యంగా సిపార్సు లేఖలు, ఆన్లైన్ బుకింగ్ ద్వారా అంటే టీటీడీ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకుంటూ ఉంటారు. ఇలా వచ్చే భక్తులు స్వామి వారిని అతిదగ్గరగా చూసే వీఐపీ బ్రేక్ దర్శనం లభిస్తే చాలు.. వారి జన్మ ధన్యం అయినట్లుగా భావిస్తుంటారు. వీటితో పాటుగా స్వామి నిత్య సేవలంటే ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తారు. ఇంతటి డిమాండ్ ఉండే ఆర్జిత సేవల్లో పాల్గొనాలంటే మహద్భాగ్యంగా భావిస్తారు భక్తులు. శ్రీనివాసుడికి నిత్యం నిర్వహించే సేవలను కేవలం ఒక్కటి రెండు సేవలకు మాత్రమే సిపార్సు లేఖలు వర్తిస్తుంది. టీటీడీ ఆన్లైన్ ద్వారా నిర్వహించే లక్కీ డ్రిప్ విధానం ద్వారా సేవా టిక్కెట్లు పొందాల్సి ఉంటుంది. శ్రీనివాసుడి భక్తుల కోసం టీటీడీ అధికారిక వెబ్ సైట్ లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వర్చువల్ ఆర్జిత సేవ, వయోవృద్దులు, అంగప్రదక్షణ, వంటి టిక్కెట్లను ద్వారా విడుదల చేస్తూ వస్తుంది. శ్రీనివాసుడి దర్శనాలకు భారీ డిమాండ్ ఉండే వాటిపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు నకిలీవెబ్ సైట్లు సృష్టించి వాటిలో ఆర్జిత సేవలు బుక్కింగ్ చేసుకోవచ్చు అంటూ నమ్మబలికి అమాయకులైన భక్తులను మోసగిస్తున్నారు. ఇలాంటి మాయగాళ్ల వలలో పడి ప్రతినిత్యం ఎంతో మంది భక్తులు నిలువు దోపిడికి గురి అవుతున్నారు. రోజూ పదుల సంఖ్యలో భక్తులు మోసపోయి తిరుమలకు వచ్చి తాము మోసపోయాం అంటూ గ్రహించి టీటీడీ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి తిరిగి వెళ్తుంటారు. ఎన్నో ఆశలతో తిరుమలకు వచ్చిన వారికి చివరికి వారి ఆశలు అంతా అడియాశలుగా మిగిలిపోతుంటాయి. భక్తుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి తిరిగి వారి నగదు వారికి ఇప్పించడంతో పాటుగా, భక్తులను మోసగించిన కేటుగాళ్లలను చాకచక్యంగా వల పన్ని మరి పట్టుకుని కటకటాల పాలు చేస్తుంటారు విజిలెన్స్, పోలీసులు. ఎప్పటికప్పుడు కొత్త రకం మోసాలతో భక్తులను మోసగించే మాయగాళ్లు నకిలీ వెబ్ సైట్ లను పుట్టగొడుగులు లాగా సృష్టించి సామాన్య భక్తుల నుంచి ధనవంతుల వరకూ ఎంతో ఈజీగా మోసగిస్తున్నారు. కేవలం ఆంధ్ర, తెలంగాణాలోనే కాకుండా, తమిళనాడు,కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, దిల్లీ, ముంబై, కేరళ, వంటి రాష్ట్రాల్లో సైతం కేటుగాళ్లు తమ పంజా విసురుతున్నారు. టీటీడీ నకిలీ వెబ్ సైట్లపై ఉక్కు పదం మోపేందుకు సిద్ధం అయింది. టీటీడీ టికెట్స్ బుకింగ్ అంటే చాలా వెబ్ సైట్లు వివిధ సెర్చ్ ఇంజిన్ లో చూపిస్తున్నాయి. అందులో నిజమైన వెబ్ సైట్ కనుకోవడం చాలా కష్టతరంగా మారిన నేపథ్యంలో దాదాపు 40కు పైగా నకిలీ వెబ్ సైట్లను గుర్తించింది టీటీడీ. టీటీడీ పేరుతో భక్తులును మోసగిస్తున్న 40 వెబ్ సైట్ల ఐపీలపై పోలీసులుకు టీటీడీ ఐటీ జీఎం సందీప్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నకిలీ వెబ్ సైట్ నిర్వాహకులు దర్శన టిక్కెట్లు, వసతి గదులు కేటాయింపు, ఉద్యోగాలు కల్పిస్తామంటూ మోసం చేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి 40 నకిలీ వెబ్ సైట్లపై దర్యాప్తు చేపట్టారు పోలీసులు. భక్తులు కేవలం టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్ లో మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోవాలని, మోసగాళ్లను నమ్మి మోసపోవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తుంది.

# స్టీల్ ప్లాంట్ కొనుగోళ్లు... నిబంధనాల ట్విస్ట్

విశాఖపట్టణం, ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్) విశాఖ స్టీల్ ప్లాంట్ కొనుగోలు ఆసక్తి చూపుతున్న తెలంగాణకు కేంద్రం నిబంధనల ట్విస్ట్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను ఏ రాష్ట్ర ప్రభుత్వం గానీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలు చేసేందుకు లేదని నిబంధనలు చెబుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు మూలధనం సమకూర్చేందుకు యాజమాన్యం జారీచేసిన ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్(ఈవోఐ) బిడ్ గడువును మరో ఐదు రోజులు పొడిగించింది. శనివారం మధ్యాహ్నంతో ముందుగా నిర్ణయించిన గడువు పూర్తికావడంతో... మరో ఐదు రోజులు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటి వరకూ 21 సంస్థలు బిడ్ దాఖలు చేసినట్లుగా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తెలిపింది. ఐదు రోజుల పొడిగింపు ఇవ్వడంతో ఈ నెల 20 మధ్యాహ్నం మూడు గంటల వరకూ బిడ్ వేసేందుకు చాన్స్ ఉంది. స్టీల్ ప్లాంట్ బిడింగ్ లో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ఇరవై కిలోమీటర్ల పాటు ఉక్కు పరిశ్రమ కార్మికులతో ర్యాలీ చేసిన ఆయన... రెండు సీల్డ్ కవర్లలో బిడ్ పత్రాలు దాఖలు చేశారు. క్రౌడ్ ఫండింగ్ విధానం ద్వారా ప్రజల మద్దతుతో స్టీల్ ప్లాంట్ మూలధనం సేకరిస్తామని లక్ష్మీనారాయణ తెలిపారు. నెలకు రూ. 850 కోట్లు ఉంటే స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుంటుందన్నారు. స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ ఎదుట నుంచే విరాళాలు సేకరిస్తామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుంది. అయితే ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలుపై కేంద్రం విడుదల చేసిన ఉత్తర్వులు అది సాధ్యంకాదని చెబుతున్నాయి. ఏ రాష్ట్ర ప్రభుత్వం లేదా ఇతర ప్రభుత్వ సంస్థ... కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కొనడం కుదరదని కేంద్రం నిబంధన పెట్టింది. స్టీల్ ప్లాంట్ ను ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కొనడానికి ముందుకొచ్చినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణ ప్రయత్నాలకు కేంద్రం మరోసారి అడ్డుకట్ట వేసిందనే ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరణ, ప్రైవేటీకరణపై 2022లో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణపై కేంద్రం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోయినా... ప్రైవేటీకరణపై ముందుకు వెళ్తామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ఈవోఐ బిడ్డింగ్ కు ఇంట్రెస్ట్ చూపించింది. సింగరేణి అధికారులు విశాఖ స్టీల్ ప్లాంట్ అధికారులతో సమావేశం అయ్యి బిడ్డింగ్ వివరాలు సేకరించారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో తెలంగాణ కొనుగోలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఒక వేళ తెలంగాణ కేంద్రం అనుమతి కోరితే అవకాశం ఉండవచ్చని సీనియర్ అధికారులు అంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వార్ నడుస్తున్న కారణంగా ఇందుకు కేంద్రం అనుమతి ఇచ్చే అవకాశంలేదని సమాచారం. విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్ లో తెలంగాణకు చెందిన సింగరేణి సంస్థ ఇంకా బిడ్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. బిడ్ దాఖలు సమయాన్ని పొడిగించినట్లు స్టీల్ ప్లాంట్ అధికారులు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఈవోఐ బిడ్ దాఖలుకు ఆరు అంతర్జాతీయ స్టీల్ ఎక్స్ పోర్టర్స్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ సంస్థ కూడా దరఖాస్తు చేసుకున్నట్లుగా సమాచారం.

# సోమిరెడ్డితో కోటంరెడ్డి భేటీ





నెల్లూరు, ఏప్రిల్ 17, వైసీపీనుంచి బయటకొచ్చిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. టీడీపీ తరపున పోటీ చేస్తానని అప్పట్లోనే ప్రకటించారు. అయితే ఆయనింకా టీడీపీలో చేరలేదు, పసుపు కండువా కప్పుకోలేదు. ఈలోగా రూరల్ లో కోటంరెడ్డి వర్గీయులు, టీడీపీ కార్యకర్తల మధ్య సమన్వయం కోసం తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని టీడీపీలోకి పంపించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరారు. ఆ తర్వాత ఆయన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా పాల్గొన్నారు. ఇప్పుడు గిరిధర్ రెడ్డి రూరల్ లో టీడీపీతో సమన్వయం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. తాజాగా ఆయన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిశారు. టీడీపీలో చేరిన తర్వాత నేరుగా ఆయన ఇలా నెల్లూరు జిల్లా టీడీపీ నేతల్ని కలవడం ఇదే తొలిసారి. ముందుగా టీడీపీ కేడర్ తో కోటంరెడ్డి సోదరులు సమన్వయం చేసుకుంటున్నారు. గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరిన తర్వాత ఆయన అన్న శ్రీధర్ రెడ్డి ప్రెస్ మీట్లలో కనిపించడంలేదు. ఆయన్ను పూర్తిగా టీడీపీ నేతగాన్ లెక్క వేస్తున్నారు. శ్రీధర్ రెడ్డి మాత్రం తాను రెబల్ ఎమ్మెల్యేగానే కొన్నాళ్లు ఉండాలనుకుంటున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన ఆందోళనలు, నిరసనలు ఉంటున్నాయి. ఒకవేళ పార్టీ ముద్ర పడితే, తసత్థులతో ఇబ్బంది అని ఆయన ఆలోచిస్తున్నారు. అయితే ఈలోగా ఆయన టీడీపీ కేడర్ తో సఖ్యతగా ఉంటున్నారు. అటు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా టీడీపీ కేడర్ ని కలుపుకొని వెళ్తున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోకి వచ్చే డివిజన్లలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆత్మీయ సమవేశాలు ఏర్పాటు చేస్తూ టీడీపీ నేతలు, కార్యకర్తలను కలుస్తున్నారు. ఇటీవల చంద్రబాబు నెల్లూరు పర్యటన సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా హడావిడి చేశారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు, ఇతర కీలక నేతల్ని కలిశారు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ కీలక నేతలతో నేరుగా గిరిధర్ రెడ్డి కలసిన సందర్భాలు లేవు. తాజాగా ఆయన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పుడు ఇరు వర్గాల మధ్య మాటల తూటాలు పేలేవి. ఇప్పుడు సోమిరెడ్డితోపాటు కోటంరెడ్డి వర్గం కూడా టీడీపీలోనే ఉండటంతో.. సఖ్యత తప్పనిసరి అయింది. కోటంరెడ్డి వైసీపీలో ఉండగా.. టీడీపీ నేతలపై జరిగిన కొన్ని దాడి కేసుల్లో ఆయన కూడా ముద్దాయిగా ఉన్నారు. ఆమధ్య కోటంరెడ్డి ప్రధాన అనుచరుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. ఈ విషయంలో టీడీపీ నుంచి కూడా కొంతమంది కోటంరెడ్డి ఎంట్రీని తట్టుకోలేకపోతున్నారు. అందుకే ఆయన సడన్ ఎంట్రీకి రెడీగా లేరు. ముందుగా టీడీపీలోకి వెళ్లిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అక్కడ అన్ని వ్యవహారాలు చక్కబెడుతున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి టీడీపీలో ఎంట్రీ ఇచ్చి పార్టీ తరపున పోరాడే సమయానికి ఆ పార్టీలో ఎవరూ ఆయనకు వ్యతిరేక వర్గంగా ఉండకూడదనే ప్రణాళికతో కోటంరెడ్డి బ్రదర్స్ తమ వ్యూహాలను అమలులో పెట్టారు.

## ప్రపంచ వారసత్వ దినోత్సవం నేడు

అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలు వారసత్వ సంపద పరిరక్షణకోసం ఒకరికొకరు వివిధ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలన్న ప్రధానలక్ష్యంతో ఈ ప్రపంచ వారసత్వ దినోత్సవం ఏర్పాటుచేయబడింది.ప్రపంచ దేశాలలోని వారసత్వ సంపద పరిరక్షణ అనే అంశంపై 'ఐక్యరాజ్య సమితి' (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్), 'అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో ఆఫ్రికాలోని ట్యూనీషియాలో 1982, ఏప్రిల్ 18న ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు వారసత్వ సంపద పరిరక్షణకు చేయవలసిన పనులు, నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. అలా సదస్సు ప్రారంభమైన ఏప్రిల్ 18వ తేదీని 'ప్రపంచ వారసత్వ దినోత్సవం'గా ప్రకటించాలని యునెస్కోకి ప్రతిపాదనలు పంపగా,. 1983లో ఆమోదించి ఏప్రిల్ 18వ తేదిని ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించింది.ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.భారతదేశం నుండి ఇప్పటివరకు 30 ప్రదేశాలు యూనెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో భారత్ నుండి స్థానం సంపాదించాయి.సాంస్కృతిక ప్రదేశాలు (24)ఆగ్రా కోట (1983)అజంతా గుహలు (1983)ఎల్లోరా గుహలు (1983)తాజ్ మహల్ (1983)కోణార్క సూర్య దేవాలయం (1984)మహాబలిపురం వద్ద గల కట్టడాల సముదాయం (1984)గోవా చర్చులు, కాన్వెంట్లు (1986)ఫతేపూర్ సిక్రీ (1986)హంపి వద్ద గల కట్టడాల సముదాయం (1986)ఖజురహో కట్టడాలు (1986)ఎలిఫెంటా గుహలు గుహలు (1987)గ్రేట్ లివింగ్ చోళా టెంపుల్స్ (1987)పట్టడకళ్ కట్టడాల సముదాయం (1987)సాంచిలోని బౌద్ధ కట్టడాలు (1989)హుమాయూన్ సమాధి (1993)కుతుబ్ మినార్ కట్టడాలు (1993)భారతీయ పర్వత రైల్వేలు (1999)బోధ గయాలోని మహాబోధి ఆలయ సముదాయం (2002)భింబెట్కా రాతి గృహాలు (2003)చంపానేర్ పవాగాద్ ఆర్కియాలజికల్ పార్క్ (2004)ఛత్రపతి శివాజీ టెర్మినస్ (గతంలో విక్టోరియా టెర్మినస్) (2004)ఎర్రకోట (2007)జైపూర్ జంతర్ మంతర్ (2010)రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ (2013)సహజసిద్ధమైన ప్రదేశాలు (6)కాజీరంగా జాతీయవనం (1985)కియోలాడియో జాతీయ పార్క్ (1985)మానస్ జాతీయ అభయారణ్యం (1985)సుందర్బన్స్ జాతీయ పార్క్ (1987)నందాదేవి, వాలీ ఆఫ్ ఫ్లవర్స్ నేషనల్ పార్క్ (1988)పశ్చిమ కనుమలు (2012)

## భయ పెడుతున్న మరణాలు...

గుంటూరు, ఏప్రిల్ 17, ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుంచి 30 ఏళ్ల వయసు వారు గుండెపోటు బారిన పడి మరణిస్తున్నారు. డ్యాన్స్ చేస్తూనో, కాలేజీలో స్నేహితులతో కబుర్లు చెబుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఒకప్పుడు యాభై ఏళ్లు దాటిన వారిలో గుండెపోటు, ఇతర గుండె సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తేవి. కానీ ఇప్పుడు యువత కూడా గుండె జబ్బుల ప్రమాదంలో పడింది. ఎక్కడికక్కడ నడుస్తూ, పని చేసుకుంటూనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఓ ఎనిమిదో తరగతి విద్యార్థి హాస్టల్ లోనే గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ఎస్సీ హాస్టల్ లో ఉంటున్న ఓ 13 ఏళ్ల బాలుడు ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అప్పటివరకు బాగున్న బాలుడు భోజనం చేసిన తర్వాత నుంచి ఛాతీలో నొప్పిగా ఉందని, ఊపిరాడడం లేదని తన స్నేహితులతో చెప్పాడు. వెంటనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అయితే విద్యార్థుల ద్వారా విషయం తెలుసుకున్న అధికారులు బాలుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలపగా వెంటనే వారు ఆస్పత్రికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ రోదిస్తున్నారు. బాగా చదువుకొని తమకు చక్కగా చూసుకుంటాడని అనుకున్న కొడుకు చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం ఏంటా అని కన్నీరుమున్నీరవుతున్నారు.

గుండెపోటు రావడానికి ప్రధాన కారణం రక్తనాళాల్లో రక్తప్రసరణకు అడ్డంకులు ఏర్పడడం, రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం జరిగితే గుండె సరిగా రక్త సరఫరా చేయలేదు. దీనివల్ల గుండెపోటు వస్తుంది. ప్రపంచంలో గుండె జబ్బుల కారణంగా ప్రతి ఏటా 17 మిలియన్లకు పైగా వ్యక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో ఐదవ వంతు మమరణాలు సంభవిస్తున్నది మనదేశంలోనే. హృదయ సంబంధ వ్యాధులు అనేక రకాలుగా ఉంటాయి అధిక రక్తపోటు వల్ల కలిగేవి, అరిథ్మియా, హృదయ ధమణి వ్యాధి ఇలా రకరకాలుగా రక్తనాళాల్లో ఇబ్బందులను కలుగ చేసే జబ్బులు ఉన్నాయి. ఏదేమైనా చివరకు జరిగేది గుండెపోటు రావడమే. అయితే గుండెపోటు వచ్చే ముందు కొన్ని ప్రారంభ లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చాలామంది తేలిగ్గా తీసుకుంటారు.

1. ఛాతి నొప్పి వస్తూ పోతూ ఉంటుంది.
2. శ్వాస సరిగా ఆడదు.
3. చేయి లేదా భుజం నొప్పి వేధిస్తూ ఉంటుంది.
4. బలహీనంగా ఉన్నట్టు అనిపిస్తుంది.

ఈ లక్షణాలు గుండెపోటు రావడానికి కొన్ని వారాలు లేదా రోజులు ముందు జరగవచ్చు. కొందరి విషయంలో గంటల ముందు కూడా ఇవి కనిపించే అవకాశం ఉంది. మెడ గట్టిగా పట్టేయడం, భుజం నొప్పి, అజీర్ణం, అలసట, చల్లని చెమటలు పట్టడం కూడా గుండెపోటు రాకకు ముందస్తు సంకేతాలే. అలాగే మానసిక ఆందోళన, ఏదో వినాశనం జరగబోతుంది అంటూ వచ్చే ఆలోచనలు, గుండె దడ, శ్వాస సరిగా ఆడక పోవడం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన లక్షణాలు. ఇక్కడ చెప్పినవన్నీ రోజుల్లో కాసేపు వచ్చి పోతుండటంతో ఎక్కువమంది వీటిని తేలిగ్గా తీసుకుంటారు. ఇవి కొన్ని నిమిషాల పాటు లేదా సెకండ్ల పాటు కనిపించినా కూడా గుండె వైద్యులను కలిసి పరిస్థితిని వివరించడం చాలా ముఖ్యం.

## నెల్లూరు కాలేజ్ ప్రేమ వ్యవహారంలో కొత్త ట్విస్ట్...

నెల్లూరు, ఏప్రిల్ 17,నెల్లూరు జిల్లాలో కాలేజీ హాస్టల్ రూమ్ లోనే ఓ విద్యార్థినికి అబార్షన్ కావడంతోపాటు ఆ అమ్మాయి ప్రాణం పోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రేమ వ్యవహారమే ఇందుకు కారణం అని తెలుస్తోంది. ప్రేమికుడు మోసం చేయడం, గర్భం వచ్చినా పట్టించుకోకపోవడం, తనకు తెలియదంటూ తప్పించుకు తిరగడంతో.. చేసేదేం లేక ఆ అమ్మాయి సొంత వైద్యం చేసుకుంది. తెలిసీ తెలియకుండా మందులు వాడటంతో కాలేజీ హాస్టల్ లోనే అబార్షన్ అయింది. పిండం బయటకు వచ్చింది. అయితే ఆగకుండా రక్తస్రావం కావడంతో వెంటనే కాలేజీ స్టాఫ్ ఆ అమ్మాయిని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఆ అమ్మాయి చనిపోయింది. నెల్లూరు జిల్లా ప్రియదర్శిని కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న మృతురాలి స్వస్థలం మర్రిపాడు. పక్కనే ఉన్న అనంతసాగరం మండలం లింగం గుంటకు చెందిన శశి అనే డ్రైవర్ తో ఆమెకు పరిచయం ఏర్పడింది. సదరు శశి.. ప్రియదర్శిని కాలేజీలో ప్రిన్సిపల్ కారు డ్రైవర్ అనే ప్రచారం జరుగుతోంది. అయితే స్టాఫ్ ఈ విషయాన్ని ధృవీకరించలేదు. శశి ప్రవర్తన సరిగా ఉండదని, గతంలో అనంత సాగరం ఎస్సై కూడా ఓసారి ఈవ్ టీజింగ్ కేసులో కౌన్సెలింగ్ ఇచ్చాడని తెలుస్తోంది. ఆ తర్వాత కాలేజీలో అమ్మాయితో పరిచయం పెంచుకుని శారీరకంగా దగ్గరయ్యాడు. ఫలితంగా ఆమె గర్భం దాల్చింది. ఆ తర్వాత శశి ఆమెను పట్టించుకోవవడం మానేశాడు. అబార్షన్ చేయించుకుంటాను అన్నా కూడా సహకరించలేదు. దీంతో ఆమె తనలో తానే కుమిలిపోయింది. తల్లిదండ్రులకు విషయం చెప్పలేక, సొంతగా ఆస్పత్రికి వెళ్లలేక ఇబ్బంది పడింది. తీరా ఆరో నెల గర్భం వచ్చాక అబార్షన్ కోసం ప్రయత్నించినట్టు, అది వికటించి ఆమె చనిపోయినట్టు తెలుస్తోంది. శశిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు మొదలు పెట్టారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా.. కాలేజీ యాజమాన్యం విషయాన్ని దాచిపెట్టిందని అంటున్నారు. కాలేజీ తరపున ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. కాలేజీకి సంబంధించిన విద్యార్థిని చనిపోయిందని, ఆమె తల్లిదండ్రులు కాలేజీకి రావడంతో అసలు విషయం బయటకొచ్చింది. తల్లిదండ్రులకు ఆమె ఒక్కతే కుమార్తె కావడంతో వారిని ఎవరూ ఓదార్చలేకపోతున్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు కూడా మీడియాకు కనిపించకుండా రహస్య ప్రదేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నెల్లూరు ప్రైవేట్ కాలేజీలో ఈ ఘటన జరగడంతో ఒక్కసారిగా విద్యాసంస్థల నిర్వాహకులు షాకయ్యారు. కాలేజీ హాస్టల్ లో ఇలాంటి ఘటన జరగడంతో.. అసలు కాలేజీలో ఎలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయనే అనుమానాలు మొదలయ్యాయి. ప్రేమ వ్యవహారాలు కాలేజీల్లో సహజమే అయినా.. శారీరకంగా దగ్గరవడం, ఆ తర్వాత అబార్షన్ అనే సరికి తల్లిదండ్రులు కూడా ఉలిక్కిపడుతున్నారు. విషయం బయటకు రావడంతో ప్రియదర్శిని కాలేజీ వద్దకు వచ్చి విచారణ జరుపుతున్నారు. తమ పిల్లలను కొంతమంది ఇంటికి తీసుకెళ్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే నెల్లూరు జిల్లాకు కొత్త ఎస్పీగా తిరుమలేశ్వర్ రెడ్డి వచ్చారు. ఆయన చార్జ్ తీసుకున్న తర్వాత తొలి సంచలన కేసుగా ఈ వ్యవహారం తెరపైకి వచ్చింది.

## 2014 కూటమి మళ్లీనా

విజయవాడ, ఏప్రిల్ 17, బీజేపీ అటా.. ఇటా అన్న అనుమానాలు పటాపంచలైపోతున్నాయి. సీఎం రమేష్, సుజనా చౌదరి వంటి తెలుగుదేశం పార్టీ నుంచి బీజేపీ గూటికి చేరిన నాయకులు అన్యాపదేశంగానైనా ఏపీలో తెలుగుదేశం తో బీజేపీ పొత్తు ఖాయమన్న సంకేతాలు ఇస్తున్నారు. తాజాగా పీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు ఏపీలో బీజేపీ తెలుగుదేశం, జనసేనలు కూటమిగా ఏర్పాటు అనివార్యమన్న సంకేతాలు ఇచ్చారు.ఇంతకీ ఆయన ఏమన్నారంటే వచ్చే ఏడాది ఏపీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ కూటమే అని. అంటే ప్రస్తుతం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న బంధం కారణంగా బీజేపీ, వైసీపీల కూటమి అని జనం పొరపడతారన్న అనుమానం ఆయనకే వచ్చిందో ఏమో.. వెంటనే రాష్ట్రంలో జగన్ పాలనపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో రాష్ట్రంలో జనసేన, బీజేపీ మిత్ర పక్షాలన్న సంగతినీ గుర్తు చేశారు. అంటే బీజేపీ జనసేనతోనే ఉంటుందన్నది ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారు. అయితే ఆ జనసేన ఇప్పటికింకా అధికారికంగా ప్రకటించకపోయినా.. తెలుగుదేశం పార్టీతో జట్టు కట్టడం ఖాయమన్న సంకేతాలను విస్పష్టంగా ఇచ్చింది. ఇస్తోంది కూడా.పొత్తు, సీట్ల సర్దుబాటు వంటి విషయాలపై జనసేనాని పవన్ కల్యాణ్ అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయకపోయినా.. గౌరవానికి భంగం కలగని రీతిలో పొత్తులు ఉంటాయని పదే పదే చెప్పడం, అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ చీలనివ్వను అంటూ పదే పదే చెప్పడం వెనుక ఆయన ఉద్దేశం తెలుగుదేశంతో పొత్తు ఉంటుందనే అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రమేష్ బీజేపీ కూటమిదే ఏపీలో అధికారం అనడం అంటే తెలుగుదేశం, జనసేనతో కలిసే బీజేపీ నడుస్తుందని చెప్పడమేనని విశ్లేషిస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో జగన్ పాలన అత్యంత దారుణంగా ఉందని విమర్శలు గుప్పించారు. మొత్తం మీద ఏపీలో బీజేపీ తెలుగుదేశంతో జట్టు కడుతుందా..

కట్టదా అన్నది పక్కన పెడితే.. ఆ పార్టీతో యుద్ధం చేయాలన్న ఉద్దేశం ఎంత మాత్రమూ లేదని, ఇటీవలి కాలంలో ఆ పార్టీ రాష్ట్ర నేతల స్వరంలో వచ్చిన మార్పును బట్టి ప్రస్ఫుటంగా అర్థమౌతోంది. మొన్న మొన్నటి వరకూ తెలుగుదేశంపై విమర్శలతో విరుచుకుపడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఇటీవలి కాలంలో ఆ విమర్శల బాణాలను అధికార వైసీపీపై ఎక్కుపెట్టడం, ఇటీవల జనసేనాని హస్తిన పర్యటన అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ తన వాణిని తెలుగుదేశం పార్టీకి అనుకూలంగానే వినిపించడం వంటి వాటిని గమనిస్తే ఏపీలో రాజకీయ సమీకరణాలలో గుణాత్మక మార్పు గోచరించక మానదు.సీఎం రమేష్ మాటలు, వ్యాఖ్యలు కూడా రానున్న రోజులలో కమలం ప్రభుత్వ వ్యతిరేక స్టాండ్ ను మరింత గట్టిగా వినిపించే అవకాశాలే ప్రస్ఫుటంగా ఉన్నాయన్న సంగతిని తేటతెల్లం చేస్తున్నాయి.

### వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి పాత్ర కీలకం..: సీబీఐ

కడప ఏప్రిల్ 17 వైఎస్ వివేకా హత్య కేసు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తోంది. తాజాగా ఈ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్?రెడ్డిని ఆదివారం తెల్లవారుజామున విచారించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి వాహనంలో హైదరాబాద్‌కు తీసుకువస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం సీబీఐ మేజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరు పరచనున్నారు. భాస్కర్?రెడ్డి అరెస్ట్ మెమోను ఆయన భార్య లక్ష్మీకి అందజేశారు. అలాగే వైఎస్ వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు సీబీఐ అధికారులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా సీబీఐ అధికారులు మీడియాతో మాట్లాడుతూ వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. మధ్యాహ్నం సీబీఐ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామన్నారు. భాస్కర్ రెడ్డిపై సెక్షన్ 120బి, రెడ్ విత్ 201, 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని పేర్కొన్నారు. వివేకా హత్యకు ముందు.. తరువాత నిందితులను భాస్కర్ రెడ్డి ఇంటికి పిలిచి మాట్లాడారని తెలిపారు. ఇందుకు వైఎస్ లక్ష్మి, పీ జనార్దన్ రెడ్డిలను సాక్షులుగా పేర్కొన్నారు. 120బి కుట్ర, 302 ముర్డర్, 201 ఆధారాలు చేరిపివేయడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీబీఐ అధికారులు తెలిపారు.కాగా వైఎస్ వివేకా హత్యకేసు విచారణలో సీబీఐ అధికారులు దూకుడు పెంచారు. విచారణలో భాగంగా రెండో రోజు ఆదివారం తెల్లవారుజామున అధికారులు రెండు వాహనాల్లో పులివెందులలోని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్?రెడ్డిని విచారించిన అధికారులు.. ఆయనను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

## చికిత్స కోసం వెళుతూ... అనంత లోకాలకు

**రోడ్డు ప్రమాదంలో నలుగురు బద్వేలు వాసుల మృతి**
**ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు**

బద్వేలు అనారోగ్యానికి గురైన ఒక మహిళకు చికిత్స చేయించేందుకు వెళుతూ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు మరొకరు ఆదివారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు వీరంతా కడప జిల్లా బద్వేలు వాసులు వీరిలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయితీ కొత్తపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ నలుగురు మృతి చెందారు వీరిలో లక్ష్మమ్మ నరసయ్య చిన్నక్క ఒకే కుటుంబానికి చెందినవారు ఇంకొకరు రాజా మోహన్ రెడ్డి వీరికి బాగా కావాల్సినవాడు వివరాలు ఇలా ఉన్నాయి బద్వేలు పట్టణం మార్తోమా నగర్ లో నివాసం ఉంటున్న పెనుమాల లక్ష్మమ్మ 62నెలరోజుల క్రితం పక్షపాతం వచ్చి కాలు చేయి పడిపోవడంతో చికిత్స కోసం చిత్తూరు జిల్లా విరూపాక్షపురానికి వెళ్లి పసురు తాగించుకొని వచ్చారు తిరిగి 15 రోజుల తర్వాత చికిత్సకు రావాలని చెప్పడంతో శనివారం రాత్రి 9 గంటలకు లచ్చుమ్మ ఆమె కుమారుడు నరసయ్య 46 గోపవరం మండలం చెన్నవరంలో ఉండే ఆమె చెల్లెలు చిన్నక్క 59 నరసయ్య కుమారుడు హర్షవర్ధన్ వారి సన్నితుడైనబద్వేలు పట్టణం రాజమోహన్ రెడ్డి 31 కలిసి కారులో విరూపాక్షపురానికి బయల్దేరారు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొత్తపల్లి క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొనడంతో లక్యమ్మ నరసయ్య రాజమోహన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు తీవ్ర గాయాల పాలైన హర్షవర్ధన్ చిన్నక్కలను కడప రిమ్స్ తరలించారు అక్కడ చికిత్స పొందుతూ చిన్నక్క మృతి చెందింది హర్షవర్ధన్ ప్రస్తుతం కడపలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు కాగా మృతి చెందిన లక్ష్మమ్మ పాలు పోసుకుంటూ జీవనం సాధించేది ఆమెకు భర్త పెంచలయ్య ఉన్నాడు నరసయ్య పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు ఈయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు చిన్నక్క వ్యవసాయ కూలీగా పనిచేస్తుండగా ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు గోపవరం మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన రాజా మోహన్ రెడ్డి సాయంగా వెళ్లి మృత్యువాత పడ్డాడు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో బద్వేలు గోపవరం మండలాల్లో విషాదఛాయలు అలముకున్నాయి ప్రమాద స్థలాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పరిశీలించారు

## తిరుమలలో తగ్గిన భక్తజనం

తిరుపతి సోమవారం నాడు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్న వారు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన ఇబ్బంది లేకుండా పోయింది.దు. తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ చాలా వరకూ తగ్గిపోయింది. దీంతో భక్తులను క్యూలైన్లలో వేచి ఉంచకుండా నేరుగా స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు. ఇక ఆదివారం శ్రీవారిని 76,201 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.98 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. శ్రీవారికి 28,587 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## యధేచ్ఛాగా మట్టి తరలింపు



పిఠాపురం పిఠాపురం నియోజకవర్గంలోని అధికార పార్టీ అండదండలతో పలు ప్రాంతాల్లో మట్టి వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుంది.. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతు మరోపక్క మితిమీరిన తిప్పర్ల వేగంతో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కుమారపురం పెద్ద చెరువులో తవ్వకాలు జరిపి గత సంవత్సరంలో నిల్వ ఉంచిన మట్టిని వారం రోజులుగా పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమ రవాణా చేపడుతున్నారు.భయాందోళనలో గ్రామస్తులుపగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని టిప్పర్లలో లోడ్ చేయించి, మితిమీరిన వేగంతో వెళ్ళడంతో ఇళ్లలోకి దుమ్ము, ధూళి చేరడంతోనే కాకుండా ఇంట్లోకి అదురు రావడంతో భయాందోళనకు గురవుతున్నమని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...గత ఏడాదే మట్టి తవ్వకాలు నిలిపివేయాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారని..అయిన అదేమీ పట్టనట్లుగా మట్టి దందా రెచ్చిపోతుంది..పిఠాపురం మండలం పలు గ్రామాలలో అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నేతలే పంచాయతీ ఆదాయానికి లక్షలలో గండి కొడుతున్నారని గ్రామస్తులు బాహాటంగా మండిపడుతున్నారు.పిఠాపురంలో పలు గ్రామాలు మట్టి దందాకు అడ్డాలుగా మారాయి.. అయినప్పటికీ ఏ అధికారి సైతం ఇక్కడ అడుగుపెట్టడం కాదు కదా చూడడం లేదు.. అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అయితే ఈ గ్రామాల నుంచి ట్రాక్టర్లు, టిప్పర్లు వెళ్లడంతో రోడ్లు గుంతల మాయంగా మారిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మట్టి రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

### విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు ఏఐటీయూసీ జిల్లా ఎల్.నాగసుబ్బారెడ్డి హెచ్చరిక

కడప విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు ఏఐటీయూసీ జిల్లా ఎల్.నాగసుబ్బారెడ్డి హెచ్చరించరు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి స్వర్గం సింగ్ కులస్తే.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదు అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేశారు. కానీ అదేరోజు సాయంత్రం యూనియన్ నాయకులు కలిసినప్పుడు పెట్టుబడులు ఉపసంహరణ ప్రక్రియ పురోగతిలో ఉంది కాబట్టి దాని మీద నిర్ణయం కేంద్రం క్యాబినెట్ తీసుకోవాల్సి ఉందని తెలియజేశారు. మరుసటి రోజు కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ డిజైన్వెస్ట్మెంట్కు కట్టుబడి ఉన్నదని డిల్లీ లో ఉక్కు గనుల శాఖ తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వం గనుల శాఖ యొక్క ద్వంద వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయుసీ,రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏఐటీయూసీ, కడప నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కడప నగరంలోని కడప సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ.దేశానికి కాపలాదారుగా వుంటాను, దేశ సంపద వృద్ధి చేస్తానంటూ ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ దేశసంపదను తెగనమ్ముతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారన్నారు.

## పోలీసు స్పందనకు 72 ఫిర్యాదులు

....... జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17-విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన ఫిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు ,అత్తరింటి వేదింపులు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఫిర్యాదుల పై అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని మరియు ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ ,సర్కిల్ ఆఫీసు,డిఎస్పి ఆఫీసులలో స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా పోలీసు కార్యాలయానికి సంబందిత సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ గారు స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి సి. మహేశ్వర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ సిఐ దస్తగిరిబాబు పాల్గొన్నారు.

### విశాఖ చందనోత్సవం ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ సమీక్ష

విశాఖపట్నం . విశాఖ చందనోత్సవం ఏర్పాట్ల నేపధ్యంలో అధికారులు ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. చందనో త్సవానికి భక్తులతో పాటు వచ్చే చిన్నారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్న అంశాలపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సింహగిరిపై దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహించా రు. చిన్న పిల్లలకు ఎటువంటి అసౌక ర్యం కలిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ చైర్మన్ కేసరి అప్పారావు స్పష్టం చేశా రు. పిల్లలకు సంబంధించి దర్శనాలు సమయంలో మౌళిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చెయ్యాలని సూచించారు.

# ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు



---నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17 విభారె న్యూస్ :-నంద్యాల భారీ రాస్తారోకఎఐబి ఎస్ ఎస్ . రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.ఎస్ కె . బాల నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుమావత్ స్వామి నాయక్ ఆధ్వర్యంలో నంద్యాల సమీపంలోని అబాండం తాండ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. రమేష్ నాయక్ అధ్యక్షత తండాలోని ఉన్న పెద్దలు యువకులు మహిళలు అందరితో కలిసి భారీ రాస్తారోక నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ కె బాల నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో నడుస్తున్న

---52వ జీవను వెంటనే రద్దు చేయాలి

సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు బోయ, వాల్మీ బెంతు ఒరియా కులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై అసెంబ్లీలో తీర్మానం చేయడం తో రాష్ట్రంలోని యావత్ గిరిజన ప్రజానీకం తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఇలాంటి సమయంలో గిరిజలంతా ఏకతాటిపై నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 52 జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు అనంతరం దుమావత్ స్వామి నాయక్ మాట్లాడుతూగత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు చేసిన పొరపాటే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కూడా చేస్తున్నారని ఇప్పటికైనా జీవో నెంబర్ 52వ తక్షణం రద్దు చేయాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రం అగ్నిగుండంలా మారేలాగా గిరిజనులు ముందడుగు వేస్తారని ఆయన తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని 52వ జివను వెంటనే రద్దు చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేయొద్దంటూ ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తే మా పిల్లల భవిష్యత్తు ఏంటని ఆయన అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధిలో ఉన్న ఇతర కులస్తులను ఎస్టి జాబితాలో ఎలా చేరుస్తారని ఆయన ప్రశ్నించారు.

# రజక వాలంటీర్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

నంద్యాల టౌన్ వాలంటీర్ బైనపాలెపు దుర్గ అనే రజక మహిళ పై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, రిమాండుకు పంపాలని ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి నాయకులు నందవరం శ్రీనివాసులు, దూపాటి చిన్న డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని స్థానిక రజక ఎస్సీ సాధన సమితి కార్యాలయంలో జిల్లా నాయకుడు దూపాటి చిన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యకుడు నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక మహిళల పైదాడులు,రజక కుటుంబాలను బహిష్కరణలు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు, కార్యకర్తల పై చర్యలు తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చోద్యం చోస్తున్నారని విమర్శించారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం, గొరగనమూడి గ్రామంలో సచివాలయం వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న బైనపాలెపు దుర్గా అనే రజక మహిళ పై,అధికార పార్టీ నాయకులు కాపు (బలిజ)సామాజిక వర్గానికి చెందిన బొడిపెద్ది రాజు, చల్లిబోయిన పాపారావు, అంగేళ్ల శ్రీనివాసులు అనే ముగ్గురు, మానసికంగా శారీరకంగా వేధింపులకు పాల్పడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. రజక మహిళపై వేధింపులకు పాల్పడిన నిందితులను,పోలీసు అధికారులు చట్టపరంగా కేసులు నమోదు చేసి రిమాండుకు పంపించాలని డిమాండ్ చేశారు. గతంలో నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమద్దెల గ్రామంలో కూలీ పెంచాలని అడిగినందుకు గ్రామపెద్దలు 50పై ఉన్న రజక కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేశారని, అదేవిధంగా కోవెలకుంట్ల మండలం నట్ల కొత్తూరు గ్రామంలో టీడీపీ కార్యకర్తలుగా పనిచేశారని వైసీపీ సర్పంచి అనుచరులు రజకులపై దాడి చేసి తీవ్రంగా గాయపడితే,

రజకులపైనే హత్యాయత్నం కేసులు పెట్టి రిమాండుకు పంపిన సంఘటనలు జరిగాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ది చేయకపోయినప్పటికీ, దళితులు, రజకుల పై దాడులకు పాల్పడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దళితుల అట్రాసిటీ యాక్టు మాదిరిగా రజక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు, రామకృష్ణ, ఆంజనేయులు, రత్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చెయాలి...---సిపిఎం



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17 విభూరె న్యూస్ :-పాణ్యం మండలకేంద్ర లో బస్టాండ్ లో త్రాగుటకు నీరు మహిళలు కు మరుగు దొడ్లు, బస్ సమాచారం కౌంటర్, విద్యార్థుల లకు బస్సుపాస్ కౌంటర్ ఏర్పాటు చెయాలని కోరుతూ భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) అధ్వర్యంలో కే.శ్రీనివారరావ్ బత్తిని.ప్రతాప్ సోమవారం పాణ్యం ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో మండల తాసిల్దార్మల్లికార్జున రెడ్డి కి వినతిపత్రం అందించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి కమ్యూనిస్ట్ పార్టీలు ధర్నాలు, చేసి , గ్రామ పంచాయితీ, తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం లు ఇచ్చిన ఇప్పటికి ఫలితం లేదు చుట్టూ చుట్టుప్రక్కల దాదాపుగా 18 గ్రామాలు గ్రామాలు నుండి ప్రజలు నిత్యం వారి అవసరలకోసం వందల మంది ప్రజలు వస్తు వెళుతూ ఉంటారు. ప్రయాణికులకు కనీసం త్రాగుటకు నీరు, మహిళలకు మరుగు దొడ్లు లేక అనేక అవస్థలుపడుతున్నారు. బస్టాండ్ స్థలములో షాపులు కేటాంచి వారినుండి వేలరూపాయలు ఆర్టీసీ వారికీ కడుతున్నారు.ప్రజల అవస్థలు కావున వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని సమస్యను పరిష్కరించాలి అని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్ధి సంఘము నాయకుడు , కార్తీక్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం

సర్పంచ్ శిల్పరెడ్డి

కౌతాళం వేసవికాలంలో త్రాగునీటి సమస్యలపై పరిష్కరిస్తామని సర్పంచ్ శిల్పారెడ్డి వైసిపి నాయకులు గురునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాపురం గ్రామంలో సర్పంచ్ శిల్ప రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని తెలిపారు. ఉపాధిపనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు కనీస సౌకర్యాలు పని ప్రదేశంలో కల్పించాలని, అలాగే రోజుకి 270 రూపాయలు వచ్చేలా చూడాలని, రైతులకు ఉపయోగపడే పనులు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామాంజనేయులు సచివాలయం కన్వీనర్ జైపాల్, పంచాయతీ సెక్రెటరీ అబ్దుల్, మహిళ పోలీస్ మమత, జూనియర్ లైన్మెన్ శివ,వైఎస్ఆర్సిపి నాయకులు అయ్యప్ప రెడ్డి, రాఘవరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, దేవ రెడ్డి, వార్డ్ మెంబర్లు ,అంగన్వాడి టీచర్లు ,ఆశ వర్కర్లు, గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'రానా నాయుడు' ఎఫెక్ట్ చైతూ సిరీస్ పై పడిందా?



వెంకటేష్.. రానా ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ వెబ్ సిరీస్ నిరాశ పర్చింది. వెంకటేష్ మరియు రానా నటించిన సిరీస్ అవ్వడంతో కొందరు ఆసక్తి చూపించారు కానీ ఓవరాల్ గా మాత్రం సిరీస్ నిరాశ పర్చిందనే టాక్ వచ్చింది. రివ్యూలు కూడా బ్యాడ్ గానే వచ్చాయి.ానా నాయుడు వెబ్ సిరీస్ ఫలితం కారణమో లేదా మరేంటో కానీ ఇప్పటికే స్ట్రీమింగ్ అవ్వాల్సిన 'ధూత' సిరీస్ ను ఇప్పటి వరకు స్ట్రీమింగ్ చేయలేదు. ఆ మధ్య నాగ చైతన్య ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ధూత సిరీస్ ను 2023 ఆరంభంలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లుగా ప్రకటించాడు. కానీ 2023 సంవత్సరం ప్రారంభం అయ్యి నాలుగు నెలలు కూడా పూర్తి అవ్వబోతుంది. ఇప్పటి వరకు ధూత సందడి లేదు.మరో వైపు నాగ చైతన్య హీరోగా నటించిన 'కస్టడీ' సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. మే 12వ తారీకున విడుదల కాబోతున్న ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. తమిళం మరియు తెలుగు లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. కస్టడీ సినిమా విడుదల తర్వాత అయినా ధూత సినిమా స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.నాగ చైతన్య తో మనం.. థాంక్యూ చిత్రాలను రూపొందించిన దర్శకుడు విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో ధూత రూపొందిన విషయం తెల్సిందే. నాగ చైతన్య నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర ను ఈ సిరీస్ లో కనిపించబోతున్నాడు అనే ప్రచారం జరిగింది. ధూత గురించి జనాలు మర్చి పోతున్నా కూడా ఇప్పటి వరకు స్ట్రీమింగ్ చేయక పోవడానికి కారణం ఏంటో అంటూ అక్కినేని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు.ధూత నుండి వచ్చిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది. హర్రర్ జోనర్ లో రూపొందిన ఈ సిరీస్ లో నాగ చైతన్య తో పాటు పార్వతి తిరువోతు.. ప్రయిఅ భవానీ శంకర్.. ప్రాచీ దేశాయ్... తరుణ్ భాస్కర్ దాస్యం కీలక పాత్రల్లో నటించారు. నార్త్ స్టార్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందిన ఈ వెబ్ సిరీస్ ను అమెజాన్ స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. ఈ ఏడాదిలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ ఉంటుందా లేదా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్.. ఏయన్నార్ స్నేహానికి ఇదే నిదర్శణం

ఈతరం స్టార్ హీరోల్లో స్నేహం ఎక్కువగా కనిపించడం లేదు.. ఈగోల కారణంగా ఎక్కువ మల్టీ స్టారర్ సినిమాలు కూడా రావడం లేదు. కానీ ఒకప్పుడు ఏడాదికి రెండు మూడు స్టార్ హీరోల మల్టీ స్టారర్ లు వచ్చేవి. ముఖ్యంగా ఎన్టీఆర్.. ఏయన్నార్ లు పలు మల్టీ స్టారర్ చిత్రాల్లో నటించి మెప్పించిన విషయం తెల్సిందే.ఎన్టీఆర్.. ఏయ న్నార్ లు కలిసి నటించిన రామకృ ష్ణులు సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 1978 సంవత్స రంలో వచ్చిన ఆ సినిమా అప్పట్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఆ సినిమా వెనుక కథ తెలిస్తే ఎన్టీఆర్.. ఏయన్నా ర్ ల మధ్య ఇంతటి చక్కటి అనుబం ధం ఉందా అనే ఆశ్చర్యం కలగక మానదు.పూర్తి వివరాల్లోకి వెళ్తే....



ఎన్టీఆర్ ఒక సారి ఏయన్నార్ తో తన వద్ద రెండు స్క్రిప్ట్ లు సిద్ధంగా ఉన్నాయి. వాటిలో నచ్చిన దాన్ని ఎంచుకుని నటించమని చెప్పాడట. అందుకు ఏయన్నార్ చాణక్య - చంద్రగుప్త స్క్రిప్ట్ ను ఎంపిక చేసుకున్నాడు. అందులో చాణక్యుని పాత్రను ఏయన్నార్ పోషించగా.. చంద్రగుప్తుని పాత్రలో ఎన్టీఆర్ నటించడం తో పాటు దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ స్వయంగా ఆ సినిమా ను నిర్మించారు. చాణక్య - చంద్రగుప్త సినిమాను చేసినందుకు గాను ఏయన్నార్ యొక్క హోం బ్యానర్ అయిన అన్నపూర్ణ స్టూడియోస్ లో ఒక సినిమాను చేసేందుకు ఎన్టీఆర్ డేట్లు ఇచ్చాడు. మీరు ఎప్పుడు అడిగితే అప్పుడు డేట్లు ఇస్తానంటూ అన్నగారు ఎన్టీఆర్ చెప్పాడట. ఆ డేట్లను ఎలా వినియోగించాలా అని ఎదురు చూస్తున్న ఎయన్నార్ వద్దకు ఒక సారి ప్రముక నిర్మాత రాజేంద్ర ప్రసాద్ వచ్చారట.అప్పట్లో వి బి రాజేంద్ర ప్రసాద్ తో ఏయన్నార్ కు మంచి స్నేహం ఉంది. జగపతి ఆర్ట్స్ పిక్చర్స్ లో ఏయన్నార్ ను నటించా ల్సిందిగా అడిగిన సమయంలో మిత్రుడు రాజేంద్ర ప్రసాద్ కు ఎక్కువ లాభాలు రావాలనే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ ను కూడా ఆ ప్రాజెక్ట్ లో భాగస్వామ్యం చేద్దామని సూచిం చాడట.అలా ఇద్దరి స్టార్ హీరోలు కలిసి జగపతి ఆర్ట్స్ పిక్చర్స్ బ్యానర్ లో నటించారు.. అదే రామకృష్ణులు. ఆ సినిమా నిర్మాణ భాగస్వామిగా అన్నపూర్ణ స్టూడియోస్ కూడా ఉంటుంది. తన సినిమాలో నటించాడనే ఉద్దేశ్యంతో తన పారితోషికం చాలా ఎక్కువ అయినా కూడా ఎన్టీఆర్ అన్నపూర్ణ స్టూడియోస్ లో నటించేందుకు ఓకే చెప్పడం వారిద్దరి స్నేహానికి నిదర్శం.




# మామూలు విషయం కాదు.. ధోని లాంటి కెప్టెన్ లేడు.. ఇక ముందు రాబోడు: టీమిండియా దిగ్గజం



టీమిండియా దిగ్గజం సునిల్ గావస్కర్ చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనిపై ప్రశంసల వర్షం కురిపించాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యుత్తమ కెప్టెన్ ధోనినే అంటూ కితాబులు ఇచ్చాడు. భవిష్యత్తులో కూడా తనలాంటి నాయకుడు మరెవరూ రాబోరంటూ మిస్టర్ కూల్‌ను ఆకాశానికెత్తాడు.ఒకే ఒక్కడుభారత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన ఎంఎస్ ధోని.. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇప్పటికే సీఎస్‌కేను నాలుగుసార్లు చాంపియన్‌గా నిలిపిన ఘనత ధోనిది. ఇక ఇటీవల(ఏప్రిల్ 12న) రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌తో చెన్నై కెప్టెన్‌గా 200 మ్యాచ్ పూర్తి చేసుకున్నాడు.తద్వారాక్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఈ అరుదైన రికార్డు సాధించిన ఏకైక సారథిగా 41 ఏళ్ల ధోని నిలిచాడు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2023లో ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన సీఎస్‌కే రెండింట విజయాలు సాధించింది.మామూలు విషయం కాదుఈ క్రమంలో బెంగళూరు వేదికగా ఆర్సీబీతో సోమవారం తదుపరి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ షోలో మాట్లాడుతూ ధోని గురించి గావస్కర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. "సీఎస్‌కేకు గడ్డు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో తెలుసు. ఎంఎస్ ధోని కెప్టెన్సీలో మాత్రమే సీఎస్‌కేకు ఇది సాధ్యపడుతుంది.మహీ డిఫరెంట్200 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించడం అంటే మామూలు విషయం కాదు. అన్నేసి మ్యాచ్‌లకు సారథ్యం వహించడం అంటే మోయలేని భారాన్ని నెత్తినవేసుకున్నట్లే. అది వ్యక్తిగత ప్రదర్శనపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. సాధారణంగా అందరు ఆటగాళ్ల విషయంలో జరిగేది ఇది. అయితే, మహీ అందరికీ భిన్నం.అతడు ప్రత్యేక సామర్థ్యాలు కలిగిన కెప్టెన్. తనలాంటి కెప్టెన్లు ఐపీఎల్‌లో ఇంత వరకు ఎవరూ లేరు. ఇక ముందు రాబోరు కూడా! అతడు అత్యుత్తమ కెప్టెన్" అని ఈ టీమిండియా మాజీ సారథి.. ధోని నైపుణ్యాలను ప్రశంసించాడు. కాగా సీఎస్‌కే కెప్టెన్‌గా 200 మ్యాచ్‌లు ఆడిన ధోని ఖాతాలో 120 విజయాలు ఉన్నాయి. 79 సార్లు ఓటమి ఎదురుకాగా.. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**